కొలువుల కుంపటి

అన్ని రంగాలకూ ట్రంప్ సుంకాల సెగ

ఆందోళనలో ఉద్యోగుల భవిష్యత్తు

›8

మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

శనివారం SATURDAY | 8.3.2025 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 252 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

ఏప్రిల్ 27న ఓరుగల్లులో సభ!

తెలంగాణ గర్వించేలా బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవాలు: కేసీఆర్

బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ. ఇది తెలంగాణ ప్రజల పార్టీ. బీఆర్ఎస్‌ను తమ సొంత ఇంటి పార్టీగా తెలంగాణ ప్రజలు భావిస్తారు. ప్రజలు ఇవ్వాళ అనేక కష్టాల్లో ఉన్నారు. బీఆర్ఎస్సే తమ రక్షణకవచమని జనం నమ్ముతున్నారు.
- కేసీఆర్

- తెలంగాణ ఆకాంక్షలు ప్రతిఫలించేలా బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు
- వేడుకల్లో ప్రజలంతా భాగస్వాములే
- ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు కంకణబద్ధులమై మరింత పోరాడుదాం
- తెలంగాణ అస్తిత్వ పార్టీ బీఆర్ఎస్
- జనం గుండెల్లో ఉన్నది గులాబీ జెండానే
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ప్రజల ఆకాంక్షలను మొదటినుంచి కాపాడుకుంటూ వస్తున్న బీఆర్ఎస్సే తెలంగాణ సమాజానికి రక్షణ కవచమని ఆ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పునరుద్ఘాటించారు. ఈ విషయం గత 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ద్వారా మరోసారి స్పష్టమైందని, రాష్ట్ర ప్రభుత్వం పట్ల తెలంగాణ సమాజంలో నెలకొన్న అసంతృప్తి, అనిశ్చితే నిదర్శనమని చెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించేలా పార్టీ రజతోత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 27 నాటికి పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు కావస్తున్న నేపథ్యంలో నిర్వహించే వేడుకల్లో భాగంగా వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. వరంగల్ సమీపంలో విశాలమైన అనువైన ప్రదేశాలను పరిశీలించి త్వరలో సభా వేదిక స్థలాన్ని నిర్ణయించనున్నట్టు కేసీఆర్ తెలిపారు. ఎర్రవెల్లిలోని నివాసంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కీలక నేతల సమావేశంలో వివిధ అంశాలపై ఎనిమిది గంటలపాటు సుదీర్ఘ చర్చ జరిగింది. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ›2వ పేజీలో

20% కమీషన్ సర్కార్!

- బిల్లుల క్లియరెన్స్‌కు డబ్బులు ముట్టజెప్పాల్నా?
- అంత మొత్తం ఎక్కడి నుంచి తెచ్చివ్వాలి?
- అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేసినం
- వడ్డీలు కట్టడానికి ఇబ్బంది పడుతున్నం
- సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి చాంబర్ ఎదుట కాంట్రాక్టర్ల ఆందోళన
- ఎస్పీఎఫ్ సిబ్బందితో అడ్డుకున్న ప్రభుత్వం
- కాంట్రాక్టర్లను కలవకుండా భట్టి పలాయనం
- 20లోగా బిల్లులు ఇవ్వకుంటే 25న అసెంబ్లీని ముట్టడిస్తం
- సివిల్ కాంట్రాక్టర్ల సంఘం హెచ్చరిక



డబ్బులిస్తేనే పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నరు

సచివాలయం సాక్షిగా కాంట్రాక్టర్ల తిరుగుబాటు

హైదరాబాద్, మార్చి 7 (నమస్తే తెలంగాణ): ప్రజాప్రభుత్వమని చెప్పుకొనే కాంగ్రెస్ సర్కారు.. తమ నుంచి 20% కమీషన్లు వసూలు చేస్తున్నదని రాష్ట్రంలోని సివిల్ కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. తమకు రావాల్సిన పెండింగ్ బిల్లులను క్లియర్ చేసుకోవడానికి అంత మొత్తం ఎక్కడినుంచి తేవాలని మండిపడ్డారు. అప్పులు తెచ్చి అభివృద్ధి పనులు చేపట్టామని, వాటికి వడ్డీలు కట్టడానికి ఇబ్బందులు పడుతున్న తమను 20% కమీషన్ ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ఇది ప్రజాప్రభుత్వం కాదని, 20% కమీషన్ సర్కార్ అని విమర్శించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇచ్చేందుకు డబ్బులు ఉంటాయిగానీ తమకు ఇవ్వడానికి లేవా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా33 జిల్లాల నుంచి సుమారు 200 మంది చిన్న సివిల్ కాంట్రాక్టర్లు శుక్రవారం సచివాలయంలోని ›2వ పేజీలో

పెండింగ్ బిల్లుల కోసం శుక్రవారం సచివాలయంలోని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చాంబర్ వద్ద ఆందోళనకు దిగిన సివిల్ కాంట్రాక్టర్లు

పెండింగ్ బిల్లులు చెల్లించేదెప్పుడు?

- ఉప ముఖ్యమంత్రిని నిలబీసిన ఉద్యోగ సంఘాలు
- పైరవీలు, పర్సంటేజీలు లేకుండా బిల్లులు ఇవ్వాలని డిమాండ్
- ఏప్రిల్ నుంచి నెలకు 500 కోట్లు బిల్లులకు ఇస్తామని భట్టి హామీ

›5

మరో 16 వేల ఎకరాల భూసేకరణ

- ఫ్యూచర్ సిటీ పేరిట సర్కార్ మరో పిడుగు
- 30 వేల ఎకరాల్లో నిర్మిస్తామన్న మంత్రి
- ఇప్పటికే ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం సేకరించిన 14 వేల ఎకరాలు మళ్లింపు
- ఫ్యూచర్ సిటీ కోసం మిగిలిన భూమినీ సమీకరించేందుకు సర్కార్ ప్లాన్

రంగారెడ్డి, మార్చి 7 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేట వద్ద ఫ్యూచర్ సిటీకోసం మరో 16 వేల ఎకరాలను సేకరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తున్నది. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతోపాటు దాని అభివృద్ధి కోసం ప్రత్యేకించి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యూచర్‌సిటీ కోసం ప్రభుత్వం ఓవైపు వడివడిగా అడుగులు వేస్తున్నది. ఫార్మాసిటీ కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం 14 వేల ఎకరాలను సేకరించింది. ఆ భూమిని ఫ్యూచర్ సిటీకి వాడుకోగా, 16 వేల ఎకరాలు అదనంగా అవసరం ఉండటంతో కడ్తాల్, ›12వ పేజీలో

ప్రజాపాలన అంటే పలాయనమా?

20% కమీషన్‌పై రాహుల్‌గాంధీ స్పందించాలి

అవినీతి ఆరోపణలపై కేంద్ర సంస్థలు జోక్యం చేసుకుని దర్యాప్తు చేపట్టాలి ›2

బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు